
# పెసరట్లూ_ప్రాక్టికల్సూ

డా॥ గాయత్రీదేవి




సర్లా తలాల్ అరంగేట్రానికి ఆహ్వాన పత్రికలు తయారయ్యాయి.

ఆహ్వానం.

పెసర అరంగేట్రం.

కుమారి సర్లా తలాల్

పెసర అరంగేట్రానికి ఇదే మా ఆహ్వానం.

కార్యక్రమం:

అరంగేట్రం నాడే ఆరుగంటల సేపు ఏకధాటిగా పెసరట్లు వేయడం, రెండు చేతులతో పెసరట్లు వేయడం.

ఉపన్యాసాలు:

పెసరట్లు-పలు విధాలు

పెసరట్లు-ప్రయోజనాలు

పెసరట్లు- ఆరోగ్యం

పెసరట్లతో విన్యాసాలు

పెసర భరత నాట్యం

కుమారి సర్లా తలాల్‌కి 'పెసర సవ్యసాచి' బిరుదు ప్రదానం.

ఆహ్వానితులందరికి ఆరగించగలిగినన్ని పెసరట్లు పంపిణీ.

సర్లా సూచన:

ఈ కార్యక్రమానికి తాము సకుటుంబ సపరివారంగా, రెండు రోజులు ముందు నుండీ ఉపవాసం చేసి, కడుపులు ఖాళీగా ఉంచుకుని, కడుపునిండా తినడానికి సిద్ధంగా

రావాలని, మదర్పిత పెసరట్లని ఆరగించి నన్నానందింప చేయ వలసిందిగా తెలియజేస్తున్నాను.

ఘనంగా, ఆకర్షణీయంగా, జరగబోయే అరంగేట్రం ఎంత ఆర్భాటంగా ఉంటుందో తెలియజేసేలా, కోటీశ్వరుల ఏకైక పుత్రిక వివాహాహ్వాన శుభలేఖలా తయారయిన ఇన్విటేషన్‌ని చూసి తృప్తిగా తలాడించింది 'తలాలి సరళ'.

అరంగేట్రం చేసే సర్లా తలాల్.. మనవరాలు సరళ.

తృప్తిగా తలాండించిన తలాలి సరళ.. అమ్మమ్మ సరళ.

* * *

ఎదురుచూసిన రోజు రానేవచ్చింది.

పిలిచిన వారూ, పిలవని వారూ..

ప్రత్యేక తరహాలో జరుగుతున్న ప్రదర్శనని చూడాలనుకున్నవారు, సర్లా తలాల్ ఆదర్శంగా, తాముకూడా అలా తయారు కావాలనీ ఆశించే యువత, సర్లాని తమ వేదిక మీద ఎక్కిస్తే ఎంత సంపాదించవచ్చు అని, లెక్కలు వేసుకుంటూ ఎవరినయినా సరే వేదికలు ఎక్కించడమే వృత్తి అయిన సంస్థల వారూ ఏ బిరుదు ఇవ్వడానికి పిలవవచ్చా అని ఆలోచించుకుంటూ, బిరుదు ప్రదానాల వృత్తి వారు, తోచిన ప్రతిదానినీ వింతగా, వార్తగా రంగులు పూసి అమ్మగల, అమ్మవలసిన జర్నలిస్టులూ.. ఒకరేటిమి అన్నిరకాల వారూ.. జనం చాలానే వచ్చారు.

ఏర్పాట్లు చేసిన వారు ఈవెంట్ మానేజ్‌మెంట్‌లో దిట్టలు!

అనుకున్నట్టుగానే ఆలస్యంగానే మొదలయ్యింది కార్యక్రమం. వేదిక మీదకి ఉపన్యాసకులని ముందుగానూ, ఆ పూటకి ప్రత్యేక ఆకర్షణ అయిన సర్లా తలాలని సస్పెన్స్‌కోసం ఆఖరున ఆహ్వానించారు.

వేదిక మీద మనవరాలు సర్లాతలాల్, ఆమెని చూస్తూ ప్రేక్షకులలో ముందు వరసలో అమ్మమ్మ తలాలి సరళ.

ముందుగానే పెసరట్లు పెట్టేస్తే జనం తినేసి వెళ్ళిపోతారన్న ఆలోచనని మనసులో వుంచుకుని, పైకి మాత్రం తినబోయే పెసరట్ల ప్రాభవం గురించి ముందుగా తెలుసుకుంటే సభ రక్తికడుతుంది అంటూ, ఉపన్యాస కార్యక్రమం మొదలెట్టారు.

ప్రతివారూ, పెసరట్టుని వదిలేసి మిస్ సర్లాతలాల్‌ని పరిపరి విధాల పొగడడం మొదలెట్టారు. భట్రాజుల భజన కార్యక్రమం అయ్యేసరికి, అసలే ఉపవాసాల్తో వచ్చిన వారందరికీ కడుపులు కరకరలాడడం తీవ్రస్థాయికి చేరుకుంది. ఎట్టకేలకు సర్లా తలాల్ నిలబడింది.

సర్లా తలాల్ పరిచయం మొదలయ్యింది. ''మిస్ సర్లా తలాల్ మన ఊళ్ళోనే కాదు, మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే కాదు, మన ప్రపంచంలోనే కాదు.. విశ్వ మొత్తం లోనే నెంబర్ వన్ అయిన ప్రత్యేక కళాశాలలో కాటరింగులో డిగ్రీ చేశారు. ఫస్ట్ ర్యాంకులో ఉత్తీర్ణులయ్యారు. ఆ తరువాత ఆమె దోశలు వివిధ విధానాలలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయ్యారు. మన ఆంధ్రదేశ ప్రతిష్టని పెంచే సదుద్దేశంతో పెసరట్టు మీద థీసిస్ సబ్మిట్ చేసి అందులో డాక్టరేట్ డిగ్రీ తీసుకున్నారు. పెసరట్టు మీద పలు సెమినార్లలో ఆమె ఇప్పటికే శతాధికంగా పేపర్లు ప్రెజెంట్ చేశారు. ఈరోజు అంతటి వారి చేత పెసరట్టు తినే అవకాశం రావడం మన అదృష్టం. రెండు చేతులతోనూ పెసరట్లు వేయడంపై పరిశోధనా వ్యాసాలు రాసి ఆమెకి 'పెసర సవ్యసాచి' బిరుదు ఇచ్చి సన్మానించే అవకాశం రావడం మనం ఏనాడోచేసుకున్న పుణ్యఫలం..'' ఆగకుండా సాగుతున్న ఆ వాక్ప్రవాహానికి, ఆగకుండా చప్పట్లు కొట్టారు. అడ్డుకట్ట వేశారు ప్రేక్షకులు.

అందరూ ఎదురు చూస్తున్న కార్యక్రమం మొదలైంది.

మైకు పుచ్చుకుని, వంటలలో దిట్ట అయిన అమ్మమ్మ ఆదర్శంగా క్యాటరింగ్, హోటల్ మానేజ్‌మెంట్ రంగంలో డిగ్రీ తీసుకున్నాననీ, అందువల్ల అరంగేట్రం కార్యక్రమాన్ని అమ్మమ్మకి అంకితం చేస్తున్నాననీ సవినయంగా చెప్పి, రంగంలోకి దిగింది సర్లా తలాల్.

మొదట పెసల బస్తా చూపించింది.

అందులో నుండి పెసలని తీసింది.

వేదిక మీద అమర్చిన పెద్ద గ్రైండర్లో వేసింది.

స్విచ్చి వేసేసింది.

భయంకరమయిన శబ్దాలు మొదలయ్యాయి.

ప్రజలంతా దడుసుకున్నారు.

భూకంపం వస్తోందని కొందరు, పిడుగులు పడుతున్నాయని కొందరు.

స్విచ్చి ఆపేసింది సర్లా.

పోయిన ప్రాణాలు తిరిగి వచ్చాయి ప్రజలకి.

గ్రైండర్లో వేసినవి పెసలు కావనీ, హాలు అలంకారం కోసం తెచ్చిన ఒక రకం రాళ్ళనీ తేలింది. నిరాశతో సొమ్మసిల్లడం మొదలెట్టారు కొందరు.

అసలు పెసల బస్తా వచ్చింది. మళ్ళీ గ్రైండర్లో పప్పు వేసి రుబ్బడం మొదలెట్టేసరికి ఇంక కాసేపట్లో పెసరట్లు వస్తాయని, కాస్త కోలుకున్నారు కొందరు. రుబ్బుడు కార్యక్రమం పూర్తయ్యింది.

స్టేజి మీద పెద్ద స్టవ్వు, మీద పెద్ద పెనం ఎట్టారు. సర్లా తలాల్ వయ్యారంగా గరిట తిప్పుతూ దాని మీద అమీబాలా అట్టుపోసింది. కుడిచేతిలో గరిట ఎడమచేతికి వెళ్ళింది. మరో అమీబా తయారయ్యింది పెనమ్మీద. చేతి గడియారం వైపు చూస్తూ నిలబడింది. కుడిచేతితో వేసిన అట్టు మీద ఎడమచేతితోనూ, ఎడమచేతితో వేసిన అట్టుమీద కుడిచేతితోనూ ఉల్లిపాయ ముక్కలు, మిరపకాయ ముక్కలూ పోసింది. మళ్ళీ గడియారం వైపు చూసింది. ఒక్కసారి ప్రేక్షకుల వైపు చూసింది. ఎవరో చప్పట్లకి శ్రీకారం చుట్టారు. చప్పట్లు కొట్టకపోతే అట్లు దక్కవేమోననీ కొట్టారు మరికొందరు. సర్లా తలాల్ మరోసారి గడియారం వైపు చూసి, తలని పెనం వైపు తిప్పి, అట్టుని తీసే ప్రయత్నం మొదలెట్టింది. అట్టు పెనాన్ని వదలనని మొరాయించింది. సినిమాలో హీరోయిన్ అన్నగారిలా పెనాన్ని బాదింది, హీరోలా దెబ్బలు తినడానికి సిద్ధపడింది కానీ పెనం అట్టుని వదల్లేదు. సర్లా పట్టు వదల కుండా చీల్చి చెండాడిందా అట్టుని. అట్టు చచ్చింది.

ఆశగా చూస్తున్న ప్రేక్షకులకి నిరాశ మిగిలింది.

భటుల్లాంటి వారొచ్చి పెనాన్ని శుభ్రం చేసి, మళ్ళీ రంగం సిద్ధం చేసి వెళ్ళారు.


సర్లా తలాల్ యాక్షన్ రీప్లే చేసింది.

అప్పటికి సర్లా గజనీ మహమ్మద్‌ని మించింది.

ఓపిక నశించిన కొందరు తిండికి మార్గాంతరం చూద్దామని హాలు గుమ్మం పట్టారు. అయితే అక్కడి భటులు అట్టు తినకుండా మీరు వెళ్తే మేము తిట్లు తినాలి అంటూ సెంటిమెంటు మీద దెబ్బ కొట్టి లోపలికి తోశారు.

పరిస్థితి గజనీని దాటి ఘోరంగా ఉండడంతో సర్లా పట్టు వదలని విక్రమార్కుణ్ణి అనుసరించడం మొదలుపెట్టింది. అయినా అట్టుమీద పట్టురాలేదు.

మాడు పెనం వాసనలూ, పెనం మీద అట్లకాడ చేస్తున్న ధ్వనులూ, వేదిక నిండా మాడి తగలడ్డ పెసరట్టు ముక్కలూ, పద్దెనిమిదో రోజు కురుక్షే



త్రంలా ఉంది వేదికమీద వాతావరణం.

ఆరుగంటలు గడిచిపోయాయి. సర్లా బాహు ద్వయం సర్వీసు అయిపోయింది. ద్రౌపదీ వస్త్రాపహరణం చెయ్యలేక కూలబడపోతున్న దుశ్శాసనుణ్ణి తలపిస్తోంది సర్లా. ఆ సమయంలో ఎవరి అదృష్టమో, మరెవరి దురదృష్టమో అట్టు లొంగి వచ్చింది.

దానికే రిబ్బన్ కట్టి ముఖ్య అతిథి ముందర పెట్టారు.

వణికే చేతులతో, దడదడలాడే గుండెతో ఒక్క ముక్క నోట్లో పెట్టుకున్నాడు ఆయన. పెట్టుకున్నాడో లేదో అసంకల్పితంగానే తుపుక్కు మన్నాడు. ఆ ముక్క వాయువేగ మనోవేగాలతో ప్రయాణించి ప్రేక్షకుల మధ్యలో ఉన్న సర్లా తలాల్, చదివిన కాలేజీ ప్రిన్సిపాల్ మొహాన పడింది. అవమానం భరించలేక సర్లా తలాలూ, నీరసం భరించలేక ప్రేక్షకులూ స్పృహ తప్పి పడ్డారు.



తొలిసారిగా యాక్షన్ రోల్

"ఎప్పటికప్పుడు ఆ క్షణంలో బతకడం నాకు అలవాటు. గతాన్ని తలుచుకుని బాధపడ్డం, భవిష్యత్తుపై అనేక ప్రణాళికలు గీసుకోవడం నాకిష్టముండదు'' అంటున్న ఐశ్వర్యా ఈమధ్యనే హాలీవుడ్ నుంచి తిరిగొచ్చింది. 75 మిలియన్ల డాలర్లతో నిర్మిస్తున్న 'ది లాస్ట్ లీజియన్' సినిమాలో ఆమెది మెయిన్ రోల్. కొలిన్ ఫిర్త్. బెన్ కింగ్‌స్లే (గాంధీ ఫేం) సరసన నటించింది. మొదటిసారిగా యాక్షన్ రోల్‌లో నటించినందుకు ఐశ్వర్యాకి ఈ షూటింగ్ మొత్తం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించిందట! ఈ సినిమా టీమ్ తన నటనని ఎంతో అభినందించారని, చాలా ప్రేమగా చూశారని ఐశ్వర్య చెబుతోంది. సినిమా ప్రపంచమంతా మగవాళ్ళ ఆధిపత్యమేనని అంటూనే తన పట్ల విపరీత గౌరవం చూపారని అంటోంది.

కొన్ని క్షణాలకి ఘుమఘుమలూ, చుయ్ చుయ్‌లూ అందరికీ నానా కర్ణ తర్పణం చేశాయి. స్పృహలోకి తెచ్చాయి.

కళ్ళు తెరిచేసరికి కనువిందుచేస్తూ గుట్టలు గుట్టలుగా పెసరట్లూ.. అన్నపూర్ణాదేవిలా అట్లు సృష్టిస్తూ అమ్మమ్మ సరళా..

ఏకాగ్రతలోనూ, వేగంలోనూ సవ్యసాచిత్వంలోనూ అర్జునుణ్ణి తలపిస్తూ అట్లు పోసేస్తోంది అమ్మమ్మ.

అమ్మమ్మ పెసర అట్లూ.. ఒహాహా ఏమనందు.. అహహా.. నాకే ముందు.. అంటూ ఆనందంగా అమృతంలా ఆరగించారు అందరూ.

కడుపు నిండి ఓపిక వచ్చేసరికి, తమ నీరసానికి కారణం సర్లా అనే విషయం స్పృహలోకి వచ్చింది ప్రేక్షకులకి.. అంతే!

"మనవరాలు ఫట్.. అమ్మమ్మ హిట్'' నినాదాలు.

"చదవేస్తే ఉన్న మతీ గోవిందా'' "చదవక ముందందురు కాకరకాయా.. చదివిన పిదప అదే కీకరకాయా'' హేళనలూ.

"షేం..షేం'' కేకలూ అరుపులూ.

దిగ్విజయంగా సహస్రాధిక పెసరట్లు వేసినా అలసటెరుగక ఫ్రెష్‌గా, మైకు అందుకుంది అమ్మమ్మ.

జనం నిలబడి కరతాళ ధ్వనులతో తమ హర్షం వెలిబుచ్చారు.

ఆపమని చెయ్యెత్తి సంజ్ఞ చేసింది అమ్మమ్మ సరళ.

నిశ్శబ్దం...

"మీరు హేళన చెయ్యవలసింది నా మనవరాలు సరళ (సర్లా అని ఆధునికంగా కాక, స్వచ్ఛందంగా పలికింది)ని. కాదు.. హేళన చెయ్యవలసింది ఆమెను అలా తయారు చేసిన కళాశాలలు నడుపుతున్నవారిని.. వాటిల్లో లక్షలు పోసి తమ పిల్లల్ని చేర్పిస్తున్న తల్లిదండ్రులని.. అటువంటి కళాశాలలకి అనుమతినిస్తున్న ప్రభుత్వాన్నీ''

అందరి మొహాల లోనూ ప్రశ్నార్థకం..

"అవును ఇన్ని సంవత్సరాలు ఎంతో శ్రద్ధగా చదివింది నా మనవరాలు. పెసరట్టు గురించి చదివిందే కానీ ఒక్కనాడు కూడా చెయ్యలేదు. ఆ కళాశాలలో కేవలం థియరీ నేర్పారు. ప్రాక్టికల్స్ అన్నమాటే లేదు. పెసల ఉత్తమ లక్షణాలు చెప్పారే తప్ప పెసలు ఎలా ఉంటాయో చూపించలేదు. పెసరట్టులో పోషక విలువలు చెప్పారే తప్ప వెయ్యడం నేర్పలేదు. పెసరట్టులో ఎన్ని కెలోరీలు ఉన్నాయో చెప్పారే తప్ప కాల్చడం చెప్పలేదు. అది విద్యార్థి తప్పా.. వ్యవస్థ తప్పా?

పెసరట్టు పరిస్థితే ఇలా వుంటే ప్రాణాలు పోసే విద్య నేర్పే వైద్య విద్యాలయాలూ, ప్రాణాధారాలు పోకుండా ఆపే ఆనకట్టలూ కట్టించే ఇంజనీర్లను తయారు చేసే విద్యాలయాలూ.. వీటి పరిస్థితి ఏమిటి? చూసి, చేసి నేర్చుకోవలసిన విద్యలు ఇవి. అక్కడ చదువు మాత్రం చదివేసి, 'మీ మీదే చేసి చూస్తాం' అంటూ డిగ్రీలతో బయటికి వస్తూంటే ఏం జరుగుతుంది? ఆలోచించండి.

ఈరోజు నేనీ అరంగేట్రం కార్యక్రమం ఏర్పాటు చేసింది, నా మనవరాల్ని అందరి ముందూ అవమానాల పాలు చెయ్యడానికి కాదు. కాలేజీలలో ప్రాక్టికల్స్ చేయించే సౌకర్యాలు ఉండడం ఎంత అవసరమో తెలియజేయడానికి కేవలం థియరీ చెబితే సరిపోదనీ, ప్రాక్టికల్‌గా మీకందరికీ చూపించాలనీ ఇంత ధన కాల వ్యయాలకి ఓర్చి ఏర్పాటు చేశాను''

అమ్మమ్మ మాటలకీ, చేతలకీ అబ్బురపడ్డ ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ ఆలోచనలో పడ్డారు.

★